
# అంగరంగ వైభవంగా డిప్యూటీ సీఎం భట్టి కుమారుడి వివాహం చిత్రమాలిక











తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినీ నటుడు విజయ్ దేవరకొండ నివాసానికి వెళ్లారు. ఇటీవల వివాహం చేసుకున్న విజయ్ - రష్మిక లను ఆయన ఆశీర్వదించారు. 'విరోష్' జోడీ వెడ్డింగ్ రిసెప్షన్ బుధవారం జరిగిన సంగతి తెలిసిందే. నిన్న సీఎం దిల్లీ పర్యటనలో ఉండటంతో గురువారం వారి నివాసానికి వెళ్లి కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. రేవంత్ సతీమణి గీతారెడ్డి నిన్న 'విరోష్' రిసెప్షన్‌కు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించగా.. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు.



తెలంగాణ ఉద్యమకారులు మనీష్ రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి ప్రముఖ సామాజిక వేత్త, వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దిన పత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ హాజరై మనీష్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మల్లిఖార్జున్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.(విశ్వంభర, హస్తినాపురం)



ఈనెల 7న హయత్ నగర్ మండల ఆఫీస్ దగ్గర స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ మహోత్సవానికి అతిథిగా హాజరు కావాలని వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రికల ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నిర్వాహకులు మోకాస్, భీమ్ రాజ్ తదితరులు

## వినతిపత్రం అందజేత

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల విషయంలో.. ఇటీవల సిటీ సివిల్ కోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఎన్నికలు జరపాలని నిర్ణయం చేసి, కమిషనర్ ఆఫ్ అడ్వకేట్ నియమించినారు.మార్చి 31 లోపు ఎన్నికల జరపాలని నిర్ణయంతో.. మూడో తారీకు నుండి 5వ తారీఖు వరకు.. అభ్యంతరాలు ఆక్షేపణలు ఉన్నట్లయితే మహాసభకు వచ్చి మీరు మీ యొక్క వినతి పత్రాలను కమిషనర్ అందజేయగలరు అనే కార్యక్రమంలో.ఈసారి ఎన్నికల జరిగితే ఉత్తర తెలంగాణ ప్రాంతానికి అధ్యక్ష పదవి రొటేషన్ పద్దతిలో రావాలి కావున అడ్వకేట్కి, పెద్దపెల్లి జిల్లా నుండి. కోలేటి రమేష్, అల్లంకి లింగమూర్తి, బళ్ళు చంద్రప్రకాష్ గుప్త వేణిశెట్టి నటరాజ్ శేఖర్ కోలేటి సురేష్.. వినతి పత్రం అందజేయడం జరిగింది.

## ఆరోగ్యమే మహాభాగ్యం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



విశ్వంభర, హైదరాబాద్: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలి అంటే మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే మన ఎదుగుదల ఉంటుందని అందుకే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అని మనకు తెలిపారని భారతీయ జనతా పార్టీ మీర్ పేట అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి అన్నారు. గురువారం నాడు ప్రముఖ ఛానల్ ఈటీవీ ఈనాడు ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి 58 ప్రశాంతి హిల్స్ డివిజన్ లో సిర్ల హిల్స్ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన సదస్సు బాలాపూర్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజి డాక్టర్ శ్రీనిధి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటూ మీ చేతులను సరైన టైంలో శుభ్రం చేసుకోవాలని ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించిన ఈనాడు ఈటీవీ బృందానికి ఎందుకు సహకరించిన డాక్టర్లకు సూపర్వైజర్లకు ఆశా వర్కర్లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల బృందానికి విద్యార్థులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాంతారావు హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సునీత రవీందర్ రెడ్డి ఏఎన్ఎం బాలమణి వీణ ఆశా వర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో ఘనంగా ఇంటోలిటోట్స్ ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**విశ్వంభర, హైదరాబాద్:-** రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన పద్మారావు నగర్ ఇంటోలిటాట్స్ ప్రీస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య, కాచిగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మేఘన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు, కూచిపూడి నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చిన్నారులకు ప్రీస్కూల్ ద్వారా వారి ఎదుగుదలకు సంబంధించి చిన్ననాటి నుండే వారికి విషయ పరిజ్ఞానాన్ని అందించడం చాలా గొప్ప విషయమని వారన్నారు. అంతేకాకుండా అప్పుడే జ్ఞానం వస్తున్న చిన్నారులకు ఎంతో ఓపికగా వారి నైపుణ్యాలకు తగిన విధంగా శిక్షణ అందించడం బోధన చేయడం వంటివి చాలా సవాళ్లతో కూడుకున్న పని. అయినప్పటికీ చిన్నారులు ఎంత అల్లరి చేసినా ఎంత విసిగించిన వారికి ఓపికగా చూసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇంటోలిటాట్స్ నిర్వాహకులు అయిన పద్మారావు నగర్ బ్రాంచ్ హెడ్ సుప్రియ, వంశీకృష్ణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంకల్పం కూచిపూడి అకాడమీ ఫౌండర్ ఛైర్మన్ కొత్త కల్పన తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికలకు నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి



**విశ్వంభర, మీర్ పేట్:** స్మశాన వాటికలకు నిధులు కేటాయించాలని కోరుతూ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కిమీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సిర్ల హిల్స్ కాలనీ , లెనిన్ నగర్ జిల్లెలగూడ లో సాయి నగర్ ఈ మూడు స్మశానవాటికలు చాలా ఇబ్బంది కరంగా ఉన్నాయని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కనీస అవసరాలు స్నానపు గదులు అన్ని అవసరం ఉన్నాయని వాటికిదాదాపు ఐదు కోట్ల అరవై లక్షలు ఖర్చు అయితుందని నిధులు కేటాయించాలని ఎంపీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఎంపీ స్పందించి నిధులను సమకూస్తారని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ముత్తంగి కరుణానిధి, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఏ బీమ్ రాజ్ ,యాదగిరి బెల్లంకొండ నాగరాజ్, శ్యాంసుందర్, ఆవుల సత్తయ్య, చిల్లంపల్లి రాజశేఖర్ ,నాగేష్, మల్లికార్జున్, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పరీక్ష బాగా రాయలేదని మనస్థాపంతో విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య



విశ్వంభర, సరూర్ నగర్: లింగోజిగూడ లో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి మ్యాథ్స్ 2 ఏ పరీక్ష బాగా రాయలేదని మనస్థాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ ఊట్కూరి సైదిరెడ్డి తెలిపిన వివరాలప్రకారం లింగోజిగూడలోని మణిపూర్ కాలనీలో ఉంటున్నటువంటి ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి గౌతమ్ శర్మ (17). కుటుంబ సభ్యులు దర్శనానికని యాదగిరిగుట్ట వెళ్లారు. పరీక్ష బాగా రాయలేదని ఒంటరిగా ఉన్న ఇంట్లో ఉరి వేసుకున్నాడు. అతడిని గ్లోబల్ హాస్పిటల్ పంపించడంతో అప్పటికే మృతి చెందినాడు అని డ్యూటీ డాక్టర్ తెలపడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీఐ సైదిరెడ్డి తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ ఆడిట్ అధికారి

**విశ్వంభర, హైదరాబాద్:** సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ జీహెచ్ఎంసీ ఆడిట్ అధికారి సంతోష్ ఏసీబీకి చిక్కారు. రూ.35వేలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆయన్ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి పింఛన్ ప్రాసెస్ చేసేందుకు సంతోష్ రూ.40వేల లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.

## భవనంపై నుంచి పడి ముగ్గురి మృతి



విశ్వంభర, హైదరాబాద్: హైదరాబాద్ టోలీచౌక్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి జారిపడి ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. భవనం ఐదో అంతస్తు నుంచి పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలిలోనే ముగ్గురు మృతి చెందగా.. మరో ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. వారిని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బైక్‌ను ఢీకొట్టి వ్యక్తిని గాయపరిచి.. స్థానికులపై యువకుల దాడి!



విశ్వంభర, చిట్యాల: నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి జాతీయ రహదారిపై ఓ కారు.. బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అతడి పరిస్థితి విషమంగా మారింది. ఘటనాస్థలిలో ఉన్న స్థానికులు కారులో ఉన్నవారిని ప్రమాదం గురించి అడిగి తెలుసుకునేందుకు ప్రయత్నం చేశారు. అయితే, ఆ కారులోని నలుగురు యువకులు వారితో వాగ్వాదానికి దిగారు. కర్రలు, రాడ్లతో స్థానికులపై దాడి చేసి అక్కడి నుంచి తప్పించుకున్నారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది